ప్రజాశక్తి

శనివారం 20 జనవరి 2024 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

'చలో విజయవాడ'కు వెళ్లనీయకుండా

అంగన్‌వాడీల అరెస్టు

- స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- పలు చోట్ల నేతల హౌస్ అరెస్టు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన అంగన్‌వాడీలను, సిఐటియు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కొందరిని హౌస్ అరెస్టు చేయగా మరికొందరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు రెండు, మూడు గంటల తరువాత సంతకాలు, ఫొటోలు తీసుకొని పంపించారు. శుక్రవారం ఉదయం నుంచే ప్రకాశం జిల్లావ్యాప్తంగా సుమారు 20 మంది సిఐటియు నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావును



ఈపురుపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న అంగన్‌వాడీలు



చీకటి శ్రీనివాసరావుకు నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్

పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. తన భార్యను హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని కోరినా పోలీసులు అంగీకరించలేదు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులుకు పోలీసులు నోటీసులు ఇచ్చి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సుమారు మూడు గంటల తరువాత సంతకాలు, ఫొటోలు తీసుకొని పంపించారు. పామూరు, కనిగిరి, దర్శి, శింగరాయకొండ తదితర మండలాల్లోనూ నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

చీరాల: విజయవాడ దీక్షలో పాల్గొనేందుకు వెళుతున్న అంగన్‌వాడీ ▶ 2లో



మాట్లాడుతున్న జనార్ధన్

తెలుగు జాతి ఆత్మగౌరవ పతాక 'ఎన్టీఆర్'

▶ మెయిన్ 6లో

'గిద్దలూరు అభ్యర్థి' బాధ్యత బాలినేనిదే.!

- ముఖ్యమంత్రి జగన్‌తో మళ్లీ భేటీ అయిన మాజీ మంత్రి
- గిద్దలూరు టిక్కెట్ ఎవరికివ్వాలో నిర్ణయం తీసుకోవాలన్న సిఎం
- కందుకూరులో మహిధర్‌రెడ్డికే జగన్ ఆమోదం
- రెండు, మూడు రోజుల్లో ఒంగోలు ఎంపీ అభ్యర్థిపై స్పష్టత



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి అభ్యర్థుల ఎంపిక ఘట్టం తుది దశకు చేరింది. శుక్రవారం నాడు సిఎం జగన్ పిలుపు మేరకు మాజీ మంత్రి బాలినేని హైదరాబాద్ నుంచి తాడేపల్లి వచ్చి కలిశారు. జిల్లాలో మిగిలిన అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. ఈ ప్రక్రియలో చివరికి బాలినేని సిఫార్సులు, సూచనలకే సిఎం జగన్ తలొగ్గి నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన చెప్పినట్టే జరిగిందనే చర్చ పార్టీలోనూ సాగుతోంది. మార్కాపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఖరారయ్యారు. కందుకూరు నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డికే సిఎం ఆమోదం ఇచ్చారు. మాజీ మంత్రి బాలినేని కూడా మహీధర్‌రెడ్డికే ఇవ్వాలని సిఎం జగన్‌కు సూచించారు. గిద్దలూరు ఒక్కటే మిగి లింది. ఇక్కడ అభ్యర్థి ఎవరన్నదానిపై స్థానిక నేతలతో మాట్లాడి తుదినిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి బాలినేనికి సిఎం జగన్ బాధ్యత అప్పగించారు. ఇక్కడ ఎవరిని పెట్టాలన్న దానిపై నియోజకవర్గ ముఖ్య నేతలతో బాలినేని భేటీ కానున్నారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పోటీ నుంచి తప్పుకున్నారు. కొత్త అభ్యర్థిని రంగంలోకి దించాల్సి ఉంది. ఇక్కడ నుంచి కొందరు నేతలు ప్రయత్నాల్లో ఉన్నారు. వారితో విస్తృతంగా చర్చలు జరపాల్సి ఉంది. ఆర్థిక కోణంలోనూ ముందు తేల్చాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరు ఎక్కువ మొత్తంలో పెట్టుకుంటే వారికే అవకాశాలున్నాయి. గిద్దలూరు నుంచి టిక్కెట్టు ఆశించే వారిలో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి కుమారుడు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, కొమరోలుకు చెందిన కామూరి రమణారెడ్డి, ఎన్ఆర్ఐగా ఉన్న ఐవిరెడ్డి, ▶ 2లో

రూ.కోట్ల విలువైన

ప్రభుత్వ భూమి మాయం!

అక్రమార్కులకు అధికారుల అండ.!



ప్రభుత్వ భూమి ఇదే..

ప్రజాశక్తి-మార్కాపురం

భూముల ధరలకు రెక్కలొచ్చాయి.... పట్టణానికి దగ్గరలో... ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. అక్రమార్కులకు అధికారుల అండదండలు ఉన్నందునే యథేచ్ఛగా అక్రమాలు కొనసాగుతున్నాయి. రూ. కోట్ల ఖరీదు చేసే భూములను గద్దల్లా కొందరు పెద్దలు కొట్టేస్తున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది.!

మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామం, మార్కాపురం పట్టణానికి అతి దగ్గరలో ఉంది. పట్టణ ప్రాంతం ఆ గ్రామ ఇలాఖాలోకి చేరింది. అక్కడ భూముల ధరలు పెరిగాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా ఎకరం భూమి ధర రూ.2 కోట్లు అంటే తక్కువే. ఇలాంటి తరుణంలో అనాదిగా అసైన్డ్ భూమిగా మిగిలిన వాటిపై పెద్దల కన్నుపడింది. తొలుత అసైన్డ్ భూమిగా పట్టా పొందారు. రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం ఆ పట్టా పొందేది పేదలా కాదా అనేది చూడలేదు. పెద్ద మొత్తంలో ▶ 2లో





'గిద్దలూరు అభ్యర్థి' బాధ్యత బాలినేనిదే..

(మొదటిపేజీ తరువాయి)

రిటైర్డు ఇరిగేషన్ డీఈ చేగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు. వీరిలో ఐవిరెడ్డి ఒక్కరే ఆర్థికంగా ముందున్నారని సమాచారం. మిగతా నేతలు అందరూ మండలస్థాయిలో నేతలుగా ఉన్నారు. వీరిలో ఇద్దరు కుటుంబీకులు ఎంపీఎలుగా ఉన్నారు. బాలినేని వీరితో సమావేశమై అభ్యర్థిని ఎంపిక చేయాలి. అందరితో చర్చించాక వారి ఆమోదంతో ఎంపిక చేసి సిఎం జగన్‌కు నివేదించాల్సి ఉంది. ఈ ప్రక్రియను రేపోమాపో ప్రారంభిస్తారు. ఇక పార్లమెంటు అభ్యర్థి విషయం రెండు రోజుల్లో కొలిక్కి రానుంది. రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డితో పాటు చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి పరిశీలనలో ఉన్నారు. అయితే వీరిద్దరిలో బాలినేనితో పాటు మిగతా నేతలు కూడా సత్యనారాయణరెడ్డి పేరునే ప్రతిపాదిస్తున్నారు. ఈయనకే ఎక్కువ అవకాశాలున్నాయని సమాచారం.

రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి మాయం!

(మొదటిపేజీ తరువాయి)

ముడుపులు ఇవ్వడంతో ఖరీదైన భూమిని కట్టబెట్టారు. మరో సర్వే నెంబరు సృష్టించి అసైన్డ్ భూమిని కాస్తా పట్టాభూమిగా రిజిష్టర్ చేసుకోవడం జరిగింది. ఇప్పుడా ప్రభుత్వ భూమి నలుగురు చేతులు మారింది. ఒరిజినల్ పట్టా భూమిగా మారడంతో ఆక్రమిత ప్రభుత్వ భూమి ఖరీదు రూ. 2 కోట్లకు పైగా విలువ పెరిగింది. వేములకోట ఇలాఖాలోని సర్వే నెంబరు 461/1ఎ.లో 0.50 సెంట్లు, సర్వే నెంబరు 461/1బి.లో 0.50 సెంట్లు ఉంది. ఇది పక్కా అసైన్డ్ భూమి కంభం-మార్కాపురం ప్రధాన రహదారిలో ఉంది. వేములకోట బస్టాండు అక్కడే.. ప్రధాన రహదారికి ఓ వైపు ప్రభుత్వ భూమి కాగా... మరో వైపు జగనన్న కాలనీ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతం నివాస ప్రాంతంగా మారిపోయింది. అక్రమార్కులు అధికారుల అండతో ప్రభుత్వ భూమిపై హక్కులు పొందడం... రిజిస్ట్రేషన్‌లు కూడా జరిగిపోవడంతో.. ఆ భూమిని ఏ క్షణంలోనైనా ప్లాట్లుగా వేసి అమ్మకం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల ధన దాహం ఇలాగే కొనసాగితే... ఈ ప్రాంతంలో ఖరీదైన ప్రభుత్వ భూమి ఏదీ మిగలకపోవచ్చునేది నిజం. జిల్లా స్థాయి యంత్రాంగం దృష్టి సారిస్తే తప్ప మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ భూములు దక్కేలా లేవు మరి.!

అంగన్‌వాడీల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్.గంగయ్య అన్నారు. శుక్రవారం విజయవాడలో జరగనున్న దీక్షలో పాల్గొనకుండా పలువురు అంగన్వాడీ కార్యకర్తలను ఈపురుపాలెం పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించారు. సిఐటియు నాయకులు ఎన్ బాబూరావు, నాయకులు పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి అంగన్వాడీ కార్యకర్తలను పరామర్శించారు.

యద్దనపూడి: మండలంలోని చిమటావారి పాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి..స్టేషన్‌కు తరలించారు. సిఐటియు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలను స్టేషన్‌కు పిలిపించి కూర్చోబెట్టడం అన్యాయమని అన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

త్వరలో జరుగనున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ షేక్ నాగుల్ మీరా తెలిపారు. తహశీల్దారు షేక్ నాగుల్ మీరా, సెక్టార్ అధికారి రాజాల కొండారెడ్డి, సెక్టార్ పోలీస్ అధికారి షేక్ ఉమర్ జాకీర్‌లు శుక్రవారం మండలంలోని చెన్నపునాయునిపల్లి, వి బైలు, రేగులచెలక, అంబవరం, ఏ కొత్తపల్లి గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల పెద్దలు, పలువురు యువకులు, మహిళలతో మాట్లాడారు. గత ఎన్నికలలో ఆయా గ్రామాల్లో ఏవైనా గొడవలు జరిగాయా, ప్రస్తుత పరిస్థితి ఏంటి అనే విషయాలపై ఆరా తీశారు. నిర్భయంగా ఓట్లు వేసే పరిస్థితులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఓటర్లను చైతన్య పరచడం, ఎన్నికలలో ప్రలోభాలను అరికట్టడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ గౌస్, ప్రజలు పాల్గొన్నారు.



చెన్నపునాయినిపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిజి పేట సచివాలయ నోడల్ అధికారి రాజాల కొండారెడ్డి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మండలంలోని డిజి పేటలో వాలంటీర్ల ద్వారా నిర్వహిస్తున్న కులగణనన సర్వేను శుక్రవారం తహశీల్దారు నాగుల్ మీరాతో కలిసి పరిశీలించారు. ఆన్‌లైన్ యాప్‌లో కులగణన వివరాలను నమోదు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కులగణన పూర్తయ్యే వరకు ఒకే మొబైల్ వినియోగించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కులగణనన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు షేక్ గౌస్, సచివాలయ కార్యదర్శి రమణ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దయ్య, ఊటుకూరు శేఖర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

పొదిలి: పొదిలి మండలంలో శుక్రవారం ఉదయం నుంచే కులగణన ప్రారంభమైనట్లు ఎంపిడిఓ శ్రీకృష్ణ తెలిపారు. ఈ నెల 19 నుంచి 28 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక అంశాలపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారం అందించగలిగితే ప్రభుత్వం ప్రజలకు మరెన్నో సేవలు చేయడానికి వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలిపారు.

దర్శి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కులగణన చేపట్టడం హర్షనీయమని దర్శి మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దర్శిలోని బూచేపల్లి నివాసంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు కులగణనను ప్రారంభించారు. దేశంలో మన రాష్ట్రంలో కులగణన చేపట్టిన ఘనత మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతరావు, కమిషనర్ మహేశ్వరరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కేవీ రెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ మోహన్‌రెడ్డి, నాయకులు సద్ది పుల్లారెడ్డి, వెంకయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి-వెలిగండ్ల: మండలంలోని పందువ నాగులవరం సచివాలయ పరిధిలోని పందువ నాగులవరం, జాల్లపాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PALLAVA SRINIVASULU** (Old Name), S/o. Ramaiah, resident of Flat No. 205, Rajeev Colony, 4th Lane, Koppolu Road, Ongole, Prakasam Dt, A.P. - 523001. Have changed my name from **PALLAVA SRINIVASULU,** (Old Name) to **SHAIK SOORAJ** (New Name) for all further purpose, vide affidavit was before public notary dated 12-01-2024.

మహారాజశ్రీ ఒంగోలు రెండవ అదనపు జూనియర్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
సిసి నెంబర్ 243/2018

బిట్వీన్ :
దేసు వీరయ్య అండ్ సన్స్ వారి తరపు మేనేజింగ్ పార్టనర్ దేసు శ్రీనివాసరావు ...కంప్లైయినెంట్
వర్సెస్
వెంకట త్రిపుర ఫర్టిలైజర్స్ వారి ప్రొప్రైటర్ బాదం గురువారెడ్డి, రామచంద్రాపురం గ్రామం, దర్శి మండలం. ...ముద్దాయి

పై నెంబరు కేసులో కోర్టు వారు ముద్దాయి అయిన బాదం గురువారెడ్డి గారి వ్యక్తిగత హాజరు నిమిత్తం తేది 06.02.2024 కి వాయిదా వేసి ఉన్నారు ఆ దినమున ముద్దాయి గారు వ్యక్తిగతంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఎటువంటి ఆక్షేపణలు గానీ అభ్యంతరములు గాని ఉన్న యెడల తెలియజేయుటకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 19.01.2024

ఇట్లు
P.V.R. రాఘవరావు
బి బాలాజీసింగ్
అడ్వకేట్స్ ఒంగోలు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P No. 63/2019
O.S No. 599/2012 of IVth Add. Senior Civil Judge : Guntur

అన్నా నరసింహారావు ....D.H.R
వర్సెస్
పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిశెట్టి ...J.D.R

To:
పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిశెట్టి, S/o. హరి గోపాల్, డోర్.నెం.81, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదురు, మెయిన్ బజార్, కురిచేడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టువారు తేది.12-02-2024 న ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా గాని హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 12-02-2024

స్థలం: దరిశి
తేది: 19-01-2024

ఇట్లు
శ్రీ జి.టి. శివశర్మ
అడ్వకేట్, దరిశి, ప్రకాశం

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS 141/2023

Between:-
అడ్డగడ కస్తూరమ్మ ...వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...ప్రతివాది

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు, డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా,

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.07-02-2024న ఉ.10-30 ని॥లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :- 07-02-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

CHANGE OF NAME

I, **HENRY PHILOMENA** w/o **HENRY THOMAS PREMKUMAR(Old Name)** resident of 8-217(28),Rajivnagar,Ongole, Prakasam District,Andhra Pradesh. I have changed my name from **HENRY PHILOMENA to HENRY PHILOMEENA w/o HENRY THOMAS PREMKUMAR(New Name)** Hence forth i will be know as **HENRY PHILOMEENA** will be applicable for all purpose

డాక్యుమెంటు పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు నగరం మఠం బజార్ కు చెందిన షేక్ చిన్న మస్తాన్ S/O షేక్ సత్తార్ సాహెబ్ లకు చెందిన ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ పోయినది తేది 03.01.2024 న మా ఇంటి వద్ద నుండి బండి మీద డాక్యుమెంట్ ను కర్నూల్‌రోడ్ లో తులసీరాం హాల్ వద్ద జిరాక్స్ తీసుకొను నిమిత్తం జిరాక్స్ షాపు వద్దకి వెళ్లి చూడగా కనబడలేదు చుట్టుపక్కల వెతికినను దొరకలేదు డాక్యుమెంట్ నెంబర్ 1746/1990, డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని ఫోన్ నెంబర్‌కి గానితెలియపరచవలసిందిగా కోరుచున్నాము

ఇట్లు
షేక్ చిన్న మస్తాన్
షేక్ సత్తార్ సాహెబ్ మఠం బజార్
కర్నూల్ రోడ్, ఒంగోలు
Cell : 9703021077

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
O.S.NO.89/23

శ్రీ చెన్నకేశవ స్వామి టెంపుల్ ...ప్లైంటిఫ్
వర్సెస్
పాలెపు రమేష్ చంద్ర శేఖర్ ...డిపెండెంట్

To
పాలెపు రమేష్ చంద్రశేఖర్, తండ్రి కోటేశ్వరరావు
నివాసం లింగంగుంట గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబర్ దావా లో శ్రీ కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ కాలయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేది 31.01.2024కి వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ వకీలుద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
టి. శ్రీలక్ష్మి
న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ ఒంగోలు స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ వారి కోర్టు ఒంగోలు
CC NO 219/17

Between :
కొప్పురావూరి సురేష్ కుమార్ ...కంప్లైయినెంట్
వర్సెస్
మద్దాలి శ్రీనివాసరావు ....ముద్దాయి

TO
మద్దాలి శ్రీనివాసరావు @ ఏహచ్ వాసు
తండ్రి కృష్ణమూర్తి (లేటు), శ్రీ సాయి టవర్స్,
జిల్లా జైలు ఎదురు, ఒంగోలు.

పై నెంబరు కేసులో కోర్టు వారు ముద్దాయి అయిన మద్దాలి శ్రీనివాస్ రావు గారి వ్యక్తిగత హాజరు నిమిత్తంతేది 29.01.2024కు వాయిదా వేసి ఉన్నారు ఆ దినమున ముద్దాయి గారు వ్యక్తిగతంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఎటువంటి ఆక్షేపణలు గాని అభ్యంతరములు గాని ఉన్న ఎడల తెలియజేయుటకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాను

ఒంగోలు
తేది 19.01.2024

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
P.V.R. రాఘవరావు
అడ్వకేట్ ఒంగోలు

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ ఒంగోలు స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేటు వారి కోర్టు ఒంగోలు
CC NO 141/17

Between :
బొందిలి బాలాజీ సింగ్ ...కంప్లైయినెంట్
వర్సెస్
మద్దాలి శ్రీనివాసరావు ...ముద్దాయి

TO
మద్దాలి శ్రీనివాసరావు @ ఏహచ్ వాసు
తండ్రి కృష్ణమూర్తి (లేటు), శ్రీ సాయి టవర్స్,
జిల్లా జైలు ఎదురు, ఒంగోలు.

పై నెంబరు కేసులో కోర్టు వారు ముద్దాయి అయిన మద్దాలి శ్రీనివాస్ రావు గారి వ్యక్తిగత హాజరు నిమిత్తంతేది 29.01.2024 కు వాయిదా వేసి ఉన్నారు ఆ దినమున ముద్దాయి గారు వ్యక్తిగతంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఎటువంటి ఆక్షేపణలు గాని అభ్యంతరములు గాని ఉన్న ఎడల తెలియజే యుటకు ఈ ప్రకటన ద్వారా తెలియజే యుచున్నాను

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 19.01.2024

ఇట్లు
P.V.R. రాఘవరావు
అడ్వకేట్ ఒంగోలు

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS 107/2023

Between:-
పోలిశెట్టి భానువెంకటరమణ ...వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...ప్రతివాది

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు, డోర్ నెం.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.02-02-2024న ఉ.10-30 ని॥లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేదీ:- 02-02-2024.

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

ఇన్‌ఛార్జి మార్పుపై స్వల్ప అసంతృప్తి

- కనిగిరిలో ఏఎంసీ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్, ఆరుగురు కౌన్సిలర్లు రాజీనామాకు సిద్ధం
- పార్టీ నిర్ణయమే శిరోధార్యం అంటున్న మరికొందరు..


రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఏఎంసి చైర్మన్

ప్రజాశక్తి -కనిగిరి

వైసిపి అధిష్టానం కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కాదని.. హనుమంతునిపాడు జడ్పీటిసి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించడం పట్ల శుక్రవారం కనిగిరి పార్టీ శ్రేణుల్లో స్వల్ప అసంతప్తి వ్యక్తమైంది. మరికొందరు పార్టీ నిర్ణయమే శిరోధార్యమంటున్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ వర్గీయులు తిరిగి బుర్రాని ఇన్‌ఛార్జిగా నియమించాలని కోరుతున్నారు. నూతనంగా ఇన్‌ఛార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అభిమానులు, ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులు జోష్‌లో ఉండి.. బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు.

రాజీనామాకు సిద్ధమైన ఏఎంసి కమిటీ

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కాదని దద్దాల నారాయణను ఇన్‌ఛార్జిగా నియమించడం పట్ల అసహనానికి గురైన కనిగిరి ఏఎంసీ చైర్మన్ చింత గుంట్ల సాల్మన్ రాజుతో పాటు కమిటీ సభ్యుల్లోని కొంతమంది రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు.


రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన మున్సిపల్ కౌన్సిలర్లు

మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా ప్రకటన

ఎమ్మెల్యేకి మద్దతుగా శుక్రవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ పాలకపక్ష సమావేశం నిర్వహించారు. కొంతమంది పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని తాము రాజీనామాలు చేయలేమని వెళ్లిపోగా ఏకాభిప్రాయం లేని కారణంగా సమావేశం వాయిదా పడినట్లు సమాచారం. కొద్దిసేపటికి మరలా కొంతమంది సమావేశం అయ్యారు. రెండోసారి సమావేశం అయిన అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, తమ్మినేని సుజాత రెడ్డి, దేవరాజ్, దేవకి సత్యవతి, రామనబోయిన ప్రశాంతి, నక్క రామకష్ణ, జాస్మిన్, కోఆప్షన్ నెంబర్ అబ్రహం లింకన్ ఎమ్మెల్యేకు మద్దతుగా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతితో పాటు పలువురు కౌన్సిలర్లు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించకుండా వెళ్లిపోవడం జరిగింది. వారి నిర్ణయం త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. రాజీనామా లేఖలను ఎవరూ సంబంధిత అధికారులకు సమర్పించలేదు.


స్వాధీనం చేసుకున్న నగదును మీడియాకు చూపిస్తున్న డిఎస్‌పి వెంకటేశులు

టోల్‌ప్లాజా వద్ద తనిఖీలలో

రూ.2 కోట్లా 25 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కారులో తరలిస్తున్న రూ.2.25 కోట్ల నగదుని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాపట్ల డిఎస్పీ వెంకటేశులు కథనం ప్రకారం.. విజయవాడకి చెందిన బీరం శ్రీనివాసరెడ్డి ప్రొద్దుటూరు నుండి రూ.2.25 కోట్ల నగదుని విజయవాడ లో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేయడానికి కారులో తరలిస్తున్నాడు. మార్టూరు ఇన్‌ఛార్జి సిఐ కుందేటి నరసింహారావు ఆధ్వర్యంలో బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన తనిఖీలలో భాగంగా కారుని ఆపి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కారులోని బ్యాగ్‌లో రూ.2.25 కోట్లు ఉండటంతో ఆ నగదుని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

15 మంది ఎస్‌ఐల బదిలీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో 15 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు.

ఎస్ఐ పేరు	ప్రస్తుత పోలీస్‌స్టేషన్	బదిలీ అయిన స్థానం
పి.సురేష్	అమృతలూరు	సంతమాగులూరు
ఎమ్‌వి.శివకుమార్	సంతమాగులూరు	జిల్లా విఆర్
పి.నాగశివారెడి	మేదరమెట్ల	బల్లికురవ
వి.వేమన	బల్లికురవ	జిల్లా విఆర్
జివి.చౌదరి	కోరిశపాడు	జిల్లా విఆర్
ఎ.చంద్రశేఖర్	భట్టిప్రోలు	మేదరమెట్ల
జె.నాగరాజు	వేమూరు	అద్దంకి
ఎస్.రాజశేఖర్	చందోలు	వేమూరు
టి.అనిల్‌కుమార్	జిల్లా విఆర్	చందోలు
జి.నవీన్‌కుమార్	జిల్లా విఆర్	వెదుళ్ళపల్లి
ఎమ్.అనిత	వెదుళ్లపల్లి	జిల్లా విఆర్
పి.జనార్ధన్	ఈపురుపాలెం	కర్లపాలెం
ఎమ్.శివయ్య	కర్లపాలెం	జిల్లా విఆర్
షేక్ అబ్దుల్ రజాక్	జిల్లా విఆర్	బాపట్ల టౌన్ పిఎస్
డి.రత్నకుమారి	జిల్లా విఆర్	అద్దంకి అర్బన్ పిఎస్

మీరు విధుల్లోకి రాకుంటే

మీ స్థానంలో వేరే వారిని నియమిస్తాం..

అంగన్‌వాడీలకు అధికారుల బెదిరింపులు

ప్రజాశక్తి-పంగులూరు

'సాయంత్రం ఐదు గంటల లోపు మీరు మీ విధుల్లో జాయిన్ అయినట్లు మాకు రిపోర్ట్ రావాలి.. లేకుంటే మీ స్థానంలో వేరే వారిని అపాయింట్ చేసుకుంటాం. మిమ్మల్ని ఉద్యోగం నుండి తొలగిస్తాం' అంటూ అంగన్‌వాడీలను అధికారులు బెదిరిస్తున్నారు. ఉద్యోగం కావాలో, లేదో మీరే తేల్చుకోండి' అంటూ భయపెడుతున్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు గత 39 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కాలంలో అనేకసార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పటికీ విఫలం కావడంతో ఆందోళన యథావిధిగా కొనసాగుతోంది. అంగన్‌వాడీలను ఏదో విధంగా భయపెట్టి వారిని ఆందోళన నుండి బయటకు తీసుకొచ్చి, విధుల్లో చేర్చాలని ప్రభుత్వ సూచన మేరకు అధికారులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ, సూపర్వైజర్లు అంగన్‌వాడీల సమ్మెను విచ్చనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. విధుల్లో చేరకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని, కొత్తవారిని తీసుకుంటామని భయపెడుతున్నారు. ఈ పాటికి వాళ్లకు షోకాజ్ నోటీసులు కూడా పోస్ట్ ద్వారా పంపించారు. అయినా సమ్మెను కొనసాగిస్తున్న అంగన్వాడీలను అధికారులు బెదిరింపులతో భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అద్దంకి మండలంలో అంగన్‌వాడీలంతా జాయిన్ అయ్యారని, మీరు కూడా జాయిన్ కావాలని పంగులూరు మండలం వారికి, పంగులూరు మండలంలో అంతా జాయిన్ అయ్యారని, కోరిశపాడు మండల వారికి, కోరిశపాడు మండలంలో అంతా జాయిన్ అయ్యారని అద్దంకి మండలం వారికి, వారి మీద వీరికి, వీరి మీద వారికి చెబుతూ.. ఏదో విధంగా వారిని మభ్య పెట్టాలని అధికారులు ప్రయత్నిస్తున్నట్లు అంగన్వాడీలు 'ప్రజాశక్తి'కి తెలిపారు. అధికారులు బెదిరించినప్పటికీ తాము సమ్మె విరమించుకునేది లేదని పలువురు అంగన్‌వాడీలు తెలిపారు. ఇటీవల కాలంలో కొత్తగా అంగన్‌వాడీ ఉద్యోగాలు వచ్చిన వారిని కూడా అధికారులు బెదిరిస్తున్నట్లు తెలిసింది. 'మీరు కొత్తగా ఉద్యోగంలోకి వచ్చారు. మీకు సమ్మెలు ఎందుకు..? మీరు పాఠశాలలకు వెళ్ళండి.. మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది' అని అధికారులు ఏదో ఒక విధంగా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నారు.

భారతీయ తత్వవేత్త కవిగా వేమన

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సరళమైన తెలుగు భాషలోనే భారతీయ తత్వవేత్త కవిగా యోగి వేమన గొప్ప పేరుగాంచారని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. యోగి వేమన జయంతి కార్యక్రమం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జరిగింది. యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, బిసి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి బి అర్జున్‌రావు, కలెక్టరేట్ ఏవో కె గోపికష్ణ, పర్యవేక్షకులు జి.రమేష్, సహాయ బీసీ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల ఆస్తికి భంగం కలిగించే ఆంధ్రప్రదేశ్ భూహక్కుల యాజమాన్య చట్టం-2022ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఒంగోలులో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒంగోలు బార్ అసోసియేషన్ నేతత్వంలో చర్చి సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ భూ హక్కులను నిర్ధారించడానికి న్యాయపరిజ్ఞానం లేని రెవెన్యూ శాఖకు బదలాయించే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజల ఆస్తి హక్కుకు భంగం కలిగించే ఈ చట్టంతో రాష్ట్ర ప్రజలకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నల్లూరి సత్య శ్రీనివాసులు, సెక్రటరీ డి.నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ పాలవెల్లి సంజీవరెడ్డి, బొడ్డు భాస్కరరావు, ఏడుకొండలు, దేవకుమారి, సిహెచ్ లత, నాగిశెట్టి సాంబశివరావు, ఎన్ఎస్ శ్రీనివాస ప్రసాద్, పి ఆదిశేషు, గుడ్లదోన చంద్రశేఖర్, డిఎస్‌కె చక్రవర్తి, పొదిలి శ్రీనివాసులు, వై సురేంద్రబాబు పాల్గొన్నారు..


సంతకాలు సేకరిస్తున్న నాయకులు

మొండి వైఖరి వీడాలి: సిఐటియు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి వీడి అంగనవాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. 'జగనన్నకు చెబుదాం' కోటి సంతకాలలో భాగంగా గ్రానైట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో క్వారీలలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బి.వీరాంజనేయులు, శంకర్, శేషు, వెంకటరావు, శ్రీను, అజ్మీర్ పాల్గొన్నారు.

- చెక్కు అందజేత



జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మహిళా రైతు ఉత్పత్తి సంఘాలకు చెక్కు అందజేస్తున్న సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి

- ప్రజాశక్తి, ఒంగోలు



కపత్రం ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

21న మాస్టారు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

విద్యావేత్త మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం ప్రసంగాల సంకలనం మండలిలో మాస్టారు పుస్తకావిష్కరణ ఈనెల 21న గుంటూరు ఎన్జీఓ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు తెలిపారు. స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో కార్యక్రమ కరపత్రాలను ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. 2007లో మండలి తిరిగి పునరుద్ధరించాక బాలసుబ్రమణ్యం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల తూర్పు రాయలసీమ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎన్నికై 16ఏళ్ళపాటు మండలి సభ్యునిగా కొనసాగారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్‌గా, కొన్ని నెలలు పాటు మండలి తాత్కాలిక చైర్మన్‌గా పనిచేశారని అన్నారు. విద్యా రంగం పట్ల నిర్దిష్టమైన ఆలోచన కలిగిన సామాజిక వేత్తగా, దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ తరగతుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా మండలిలో అనేక ఉపన్యాసాల ఆలోచనల సంకలనానికి అక్షర రూపంలో 'మండలిలో మాస్టారు' పుస్తకం రూపొందినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు నిరంజన్, డి ప్రసాదరావు, జెవివి జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు, నూతలపాటి కోటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు వినయ్ పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే దంపతుల చిత్రపటాల బహుకరణ

పూలే చిత్రపటాలు బహుకరణ

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని ఆదర్శనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జి భారతీదేవి సహకారంతో తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబా పూలే, జ్యోతిబాపూలే చిత్రపటాలను మండలంలోని అన్ని పాఠశాలలకు బహుకరిస్తున్నట్లు యూటీఎఫ్ మండల కార్యదర్శి మద్దాల సురేష్ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి భవనం వద్ద భారతీదేవి సమకూర్చిన చిత్రపటాలను ఎంఈఓలు నిరంజన్, డి ప్రసాదరావు ద్వారా ఉపాధ్యాయులకు అందజేశారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థుల్లో సావిత్రిబాయి, జ్యోతిబాపూలే జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ చిత్రపటాలను బహూకరిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలు 80 వరకు ఉంటాయని, వాటన్నింటికీ చిత్రపటాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె వినయ్ కుమార్, కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు వి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి డి నన్నూరయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి - చీరాల

చైతన్య భారతి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు ఈ నెల 30నుండి ప్రారంభం కానున్నట్లు సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సూర్యదేవర ఉమా మోహన్, డాక్టర్ భాగి నారాయణశాస్త్రి ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో ఉత్సవాలు ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. తొలిరోజు త్యాగరాజు చిత్రపటాన్ని మంగళ వాయిద్యాలతో నగరోత్సవం చేస్తామని అన్నారు. సభలో ఒంగోలుకు చెందిన డాక్టర్ బి నాగమాధురి గాత్రం కచేరి, వరుసగా ఐదు రోజులపాటు పలువురు ప్రముఖులతో గాత్రకచేరి ఉంటుందని తెలిపారు. బాలసుబ్రమణ్యం సన్మానం జరుగుతుందని అన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీల సత్యాగ్రహం



బాపట్లలో అంగన్‌వాడీల ధర్నాలో సిహెచ్ మజుందార్



కారంచేడు తశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా



చీరాలలో అంగన్‌వాడీల నిరసన ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

సామాజిక న్యాయం పేరుతో ఓట్ల కోసం పాట్లు పడుతున్న సిఎం జగన్ వద్ద అంగన్‌వాడీలకు సామాజిక న్యాయం లేదాని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ ప్రశ్నించారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సత్యాగ్రహం నిర్వహించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో విజయవాడలో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో 39రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఒంటరి మహిళలు పనిచేస్తున్న అంగన్‌వాడీలు మహిళలుగా కనిపించడం లేదా అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా ఆమరణ దీక్ష చేస్తున్న అంగన్‌వాడీల ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తోందని అన్నారు. ప్రభుత్వం నుండి స్పందన లేదని, వెంటనే ప్రభుత్వ స్పందించి అంగన్‌వాడీ యూనియన్‌తో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యమం ఈపాటికే రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ ప్రారంభించిందని అన్నారు. త్వరలోనే కోటి సంతకాలతో సిఎంకు సమర్పిస్తామని అన్నారు. అప్పటికీ స్పందించకపోతే రాబోయే కొద్ది రోజుల్లో చలో విజయవాడ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి జె శామ్యూల్, శరత్, అంగన్‌వాడి యూనియన్ నాయకులు శైలశ్రీ, శ్రీలత, భారతి, పద్మ పాల్గొన్నారు.

పర్చూరు : అంగన్‌వాడిల నిరవధిక సమ్మె స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కొనసాగిస్తున్నారు. శుక్రవారంకు 39వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించిన అంగన్‌వాడీల న్యాయమైన కోరికలు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామని సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రభుత్వం పట్టుదల వీడి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, బి చిన్నదాసు, ఎం డేవిడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



అద్దంకి అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీల ధర్నా

అద్దంకి : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోగా ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం, షో కాజు నోటీసులు ఇవ్వటం వంటి బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలు జంకకుండా పోరాటం చేయడం గర్వించదగ్గ విషయమని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు సత్యాగ్రహం చేశారు. ప్రభుత్వ తీరు దుర్మార్గమైన దన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని పి తిరుపతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జి శారద, మనోలత పాల్గొన్నారు.

కారంచేడు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిభిరాన్ని న్యాయవాదులు సందర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు న్యాయ సలహాలు ఇచ్చారు. డిమాండ్స్ సాధించే వరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. అనేక ఇబ్బందుల మధ్య సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు చేసిన నిర్ణయాన్ని సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య అభినందించారు. అంగన్‌వాడీల టెర్మినేట్‌పై శిబిరం నుండి పలువురు న్యాయవాదులను సంప్రదించగా ఉద్యోగాలు ఎవరు తీసివేయరని, ధైర్యంగా పోరాడమని న్యాయవాదులు సలహా ఇచ్చినట్లుగా తెలిపారు. దీనితో అంగన్‌వాడీలు మరింత ఉత్సాహంగా సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు అనిత, హఫీజ, కళ్యాణి, శ్రీదేవి, శ్రీలక్ష్మి, మేరీ పాల్గొన్నారు.

నిజాంపట్నం : అంగన్‌వాడిల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ అంగన్‌వాడి కార్యకర్తలు శుక్రవారం పొర్లు దండాలు పెట్టారు. అంగన్‌వాడీ యూనియన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సమ్మె ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ మండలం నాయకులు ఉషా మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పండగలప్పుడు కూడా రోడ్డు మీద ఉండి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మొండివైఖరి ఆలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర రాజధాని కేంద్రంలో 3రోజులు నుండి అంగన్‌వాడి కార్యకర్తలు నిరవదిక నిరాహారదీక్ష చేస్తున్నారని, వారి ఆరోగ్య క్షీణించి ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం అన్నారు. విధుల్లో నుంచి తొలగిస్తామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనే రెచ్చగొట్టే చర్యలువల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. మద్దతుగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ శివశంకర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు గాయత్రి, రాజేశ్వరి, శ్రీలత, ధనలక్ష్మి పాల్గొన్నారు.



రేపల్లెలో అంబేద్కర్ చిత్రపటానికి అంగన్‌వాడీల నివాళి

రేపల్లె : అంగన్‌వాడి సమ్మె శిబిరంలో అంబేద్కర్ ఫోటోకు నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలో కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు. అంగన్‌వాడిల సమస్యలు పరిష్కారం చేస్తేనే అంబేద్కర్ ఆశయాలు నిరవేరుతునట్లని నిరసన తెలిపారు. అంగన్‌వాడి కార్యకర్తలు ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న 39వ రోజు సమ్మెలో భాగంగా రాష్ట్రంలో అంబేద్కర్ 200 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన కార్మిక హక్కులను కాపాడాలని కోరారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆందోళన చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణి లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉంటూ టెర్మినేషన్ నోటీసు లను సిద్ధంచేయాలని, కొత్త నోటిఫికేషన్ కోసం ప్రిపేర్ చేయాలని, అంగన్‌వాడీలను భయభ్రాంతులను చేయటం సిగ్గుచేట్టని అన్నారు. న్యాయమైన అంగన్‌వాడి సమస్యలు పరిష్కారం చేయకుండ అక్రమంగా తొలగించటం అంటే సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి, రజిని, నాగమణి, జయప్రద, శారద, ప్రజాసంఘాలు నాయకులు కెవి లక్ష్మణరావు, కె రమేష్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : టెర్మినేషన్ పేరుతో అంగన్‌వాడీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ చివరిదాకా పోరాటంలో కొనసాగుతామని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చొరవ చూపకుండా భయభ్రాంతులకు గురి చేస్తుందని నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించినంత ఘనంగా ఆయన ఇచ్చిన రాజ్యాంగం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు మల్లీశ్వరి, మంగాదేవి, సక్కుబాయి, శిరీష, దానమ్మ పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడి సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారంతో 38వ రోజుకు చేరాయి. సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు మాట్లాడుతూ విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులకు సంఘీభావం తెలిపేందుకు వెళుతున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం నిర్బంధించిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు లక్షల మందిని సమీకరిస్తు అంగన్‌వాడీలను వాళ్ల మీటింగుకు వెళ్ళటానికి ఆటంకం కల్పించటం ఏమిటని ప్రశ్నించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించిన ఈపురుపాలెం పోలీసులు కొద్దిసేపటి తర్వాత విడుదల చేశారని అన్నారు. ధర్నాలో అంగన్‌వాడీ నాయకులు జి సుజీవన, సులోచన, సుప్రభా, అనిత, కృష్ణవేణి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 39వ రోజు పూర్తి చేసుకుంది. ప్రభుత్వ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శిబిరం నుండి పంచాయతీ కార్యాలయం వద్దగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సమ్మె విచ్చిన్నానికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు మానుకోవాలని పి మనోజ్ కోరారు.



నిజాంపట్నంలో అంగన్‌వాడీల పొర్లు దండాలు

నేడు ప్రజా సంఘాల రాస్తారోకో

ప్రజాశక్తి - పంగులూరు

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానికంగా శనివారం విలేకరులతో మాట్లాడారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి ఏమి పట్టలేదని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా వారిని భయపెట్టడం, ఉద్యోగాలు ఊడగొడతామనటం, కేంద్రాల తాళాలు పగలగొట్టడం, అరెస్టులు చేయటం, దౌర్జన్యాలు, కార్యక్రమాలకు ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీలను భయపెట్టే ధోరణికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంత భయపెట్టినా, ఆందోళనకు గురిచేసిన, అంగన్‌వాడీలు పోరాటం నుండి వెనక్కి తగ్గేది లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటంలో ప్రజా సంఘాలు కూడా మద్దతు పలికి నేడు రాస్తారోకోలు చేయాలని నిర్ణయించాయని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

హామీలు అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి -వెల్లిగండ్ల

ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ సమ్మె కొనసాగించాలన్నారు. ఇచ్చిన మాట అమలు జరిగేంత వరకు పోరాటం కొనసాగాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు 39 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రఫియా తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి



యర్రగొండపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి

పూలమాలవేసి నివాళులర్పించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసికేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా చట్టం ప్రయోగించడం, నోటీసులు జారీ చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. నోటీసులు జారీ చేసిన, ఎస్మా చట్టం ప్రయోగించిన పోరాటాన్ని ఆపలేరని తెలిపారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకుడు ఎస్‌డి. ఫిరావలి, జి.వెంకటేశ్వర్లు సమ్మెకు మద్దతు తెలిపారు. రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్. సుజాత, రాజేశ్వరి, సీత, మనోరంజిత, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. సమ్మె శిబిరానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. దీక్షలను ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మె పై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ వారి భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు కెవిపిఎస్ మద్దతు తెలుపుతుందన్నారు. అంగన్‌వాడీల వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అర్ధరాత్రి సమయంలో అంగన్‌వాడీలకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పొదిలి : అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఎత్తివేయకుంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా విధించి షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. మాట తప్పను – మడమ తిప్పననే ముఖ్యమంత్రి అంగన్‌వాడీలకు ఇచ్చిన మాట తప్పడం సిగ్గుచేటన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించాలనుకునే ప్రభుత్వ ప్రయత్నం విఫలమయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం.శోభారాణి నాయకులు యస్.శారధ, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ పాల్గొన్నారు.



వెలిగండ్లలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు తాండవ రంగారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బాలమ్మ, తిరుపతమ్మ, నాగమణి, దేవిబాయి, సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నారాయణ,అంజిబాబు, అంగన్‌వాడీలు సుజాత, మానిక్యం, లక్ష్మీదేవి, విజయ, మల్లేశ్వరి, చైతన్యభారతి, ప్రశాంతి పాల్గొన్నారు.



కనిగిరిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి అందరికీ సామాజిక న్యాయాన్ని చేస్తా నంటుందని, అంగన్‌వాడీలు 39 రోజులుగా సమ్మె చేస్తున్న వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించ కుండా ఏ ప్రజలకు సామాజిక న్యాయాన్ని ప్రభుత్వం అందిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు పదవులు ఇచ్చినంతమాత్రాన ప్రజలందరికీ సామాజిక న్యాయం జరగదని తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శుల్లు జయప్రద ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొండపి : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని సిఐటియు మండల నాయకులు జి.వందనం, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షలాది మంది అంగన్‌వాడీలు రోడ్లపైకొచ్చి దీక్షలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ఒంగోలులో మాట్లాడుతున్న ఈదర అన్నపూర్ణ

నాగులుప్పలపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టితే ఎస్మా చట్టాని ప్రయోగిస్తామని, షోకాజ్ నోటీసులు అందజేసి బెదిరింపులకు గురి చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి. శ్రీకాంత్ ,సిఐటియ నాయకులు జి.బసవపున్నయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకట సుబ్బమ్మ, దుర్గాభవాని,రజని, అరుణ,రమ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు అంబ్కేర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీన్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, పి.సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బలు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజకుమారి, సుబ్బులు పాల్గొన్నారు.



పొదిలిలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి



మద్దిపాడులో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి



కొండపిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు
పాకల విద్యార్థినులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పి. హాజరత్తయ్య తెలిపారు.కె.నందిని, కె.భూమిక, వి.అర్చన, కె.విజయలక్ష్మి, వి.అపర్ణ, కె.త్రిగుణ, కె.సిపోరా రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 20 నుంచి 23 వరకూ కర్నూలు జిల్లా నంద్యాలలో నిర్వహిస్తున్న 49వ ఆంధ్ర రాష్ట్ర అంతర జిల్లాల జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని బేసిన్ పల్లె పాలెంకు చెందిన తంబు పెద్ద కోటేశ్వరరావు, చిన్నకోటేశ్వరరావు, సిద్దు, నరసింహారావు, శ్రీను, అంజయ్య, శ్రీను కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి చైతన్య, కొక్కిలిగడ్డ పాలచంద్రరావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసులు, నాయుడు నాగరాజు, నాయుడు ముసలయ్య, నాయుడు శ్రీను, నలమల మాధవ, కూనపురెడ్డి సుబ్బారావు, మించల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు పంట పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

సరైన యజమాన్య పద్ధతులు పాటించడం, ఎర్ర పంటలు ద్వారా పొగాకు పంటలో మల్లెను నివారించవచ్చునని కొండపి వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. కొండపి పొగాకు బోర్డు పరిధిలోని పెట్లూరు, ధర్మవరం, కోయవారిపాలెం, పెదకండ్లగుంట గ్రామాల్లో రైతులు సాగు చేసిన పొగాకు పంటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ పొగాకుపంటలో మల్లె నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పొగాకులో మల్లె నివారణకు కోసం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. పొగ మొక్కలకు సోకిన మల్లెను సకాలంలో నిర్మూలిస్తే పంటకు వాటిల్లే నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చునన్నారు. మల్లె భూమి నుంచి భయటకు వచ్చి పూత దశరాకముందే సమూలంగా తొలగించి పొలానికి దూరంగా రెండు అడుగుల లోతులో గుంతలు తీసి పూడ్చివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి శాస్త్రవేత్త పి.వెంకటేశ్వరరావు, ఐటిసి మేనేజరు జి.వెంకటరావు, బోర్డు సిబ్బంది మోతీలాల్,రైతులు పాల్గొన్నారు.



న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

న్యాయవాదుల రిలే నిరాహారదీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎపి భూ హక్కుల చట్టం తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదుల రిలే నిరాహారదీక్షలు శుక్రవారంకు 10వ రోజుకు చేరాయి. దీక్షలో న్యాయవాదులు వూస కృష్ణ, ఎం మధు, ఇమ్మడిశెట్టి యల్లమంద, డి బాలకోటేశ్వరరావు, బుర్లే అరుణ్, టీ మారుతీరావు కూర్చున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ హక్కుల చట్టం పేద, సామాన్య ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రజలందరూ ఈ చట్టంపై అవగాహన పెంచుకొని తక్షణమే ఆ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు. న్యాయవాదుల నినాదాలతో పాత బస్టాండ్ ప్రాంత మారుమ్రోగింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు డి ఫిలిప్, నాగలక్ష్మి, నాగమోహిని, బర్లపూడి నాగ ప్రసాద్, కొసన వీర శేఖర్, తోట రామాంజనేయులు, జనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, మహిళా న్యాయవాదులు ఉషారాణి, నాగమోహిని, దివ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.


విద్యార్థినికి ఆర్థిక సహాయం చేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థికి రోటరీ క్లబ్ చేయూత

ప్రజాశక్తి - వేటపాలెం

చదువు మీద ఆసక్తి ఉన్న పేదరికం కారణంతో ఫీజుకట్టలేని విద్యార్థినికి రోటరీ క్లబ్ ఆర్థిక సహాయం అందించింది. వేటపాలెం చేనేతపురి కాలనీ చెందిన అందె దీపిక ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేని పరిస్థితుల్లో రోటరీ క్లబ్ రూ.7వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఎవి సురేష్, ఉపాధ్యాయులు పింజల శ్రీనివాసరావు, సంఘ సేవకురాలు కొసనం నాగమాంబ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జ పుష్పవల్లి, వడగ రాజా, నన్నపనేని సునీల్ కుమార్ పాల్గొన్నారు.


వైద్య శిభిరాన్ని ప్రారంభించిన సర్పంచి మేరుగ రంగారావు

ఓలేరులో ఆరోగ్య సురక్ష కేంద్రం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఓలేరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచి మేరుగ రంగారావు ప్రారంభించారు. వైద్యులు సిహెచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో మరో ముగ్గురు వైద్యులు 300మందికిపైగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి ఉదయ్ భాస్కరి, ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు, ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, నాయకులు బాలాజీ, మల్లేశ్వరావు పాల్గొన్నారు.

1న జీతాలు చెల్లించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి నెల 1న ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె వినయ్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సరెండర్ సెలవులు, ఏపీ జిఎల్ఐ రుణాలు, ప్రావిడెంట్ ఫండ్, మెడికల్ రీయంబర్స్ మెంట్ బకాయిలు రూ.వెయ్యి కోట్లు వరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుండి మినహాయించి దాచుకున్న సొమ్మును ప్రభుత్వం విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, కోశాధికారి



తహశీల్దారు కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ధర్నా

ఎం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి వాసి చక్రధర్, ప్రధాన కార్యదర్శి దొంతిబోయి నన్నురయ్య, ఎంఎస్ ప్రసాద్ బాబు, బివి శ్రీనివాసరావు, వైవి నారాయణ, నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తూ, దుర్భాషలాడుతూ కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు పి చిరంజీవి, డిపో ప్రెసిడెంట్ అబ్దుల్ వహీద్ అన్నారు. స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారు. అసిస్టెంట్ మేనేజర్ వలన డిపో కార్మికులు మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు విడిచిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ పోకడలు మానుకోకపోతే కార్మికులు సత్తా చూపుతారని అన్నారు. తమ ఇష్టారీతిన సర్వీసును నిలుపుదచేయడం, పునర్ధించడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగులకు ఫోర్స్ డే లీవులు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ సెక్టార్‌లో లేనటువంటి అభిషేటిజంను 47మంది ఉద్యోగులకు ఈ రెండు నెలల కాలంలో సెలవు దినాలుగా వేసిందన్నారు. డ్రైవర్లను, కండక్టర్లను కలెక్షన్ తక్కువ వస్తే ఎడాపెడా దుర్భాషలాడడం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని


డిపోలో గేట్ మీటింగ్‌లో ఎంప్లాయిస్ యూనియన్ నేత

సర్వీసులకు కిలోమీటర్లు పెంచి ఉద్యోగులను పరోక్షంగా బలి తీసుకుంటుందని అన్నారు. ఇలాంటి ఉద్యోగిని వెంటనే బదిలీ చేయాలని, లేకపోతే మరింత మంది కార్మికులు బలిదానం ఇవ్వాల్సి వస్తుందన్నారు. అసిస్టెంట్ మేనేజర్‌ను బదిలీ చేసే వరకు పోరాటాలు జరుగుతాయని అన్నారు. ఆదివారం నుండి రిలే నిరాహార దీక్షలు జరుపుతామని తెలిపారు. కార్యక్రమంలో సురేష్, సుబ్బరామయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, గ్యారేజీ సెక్రెటరీ వివేక్ పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

ఇటీవల కురిసిన తుఫాను కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని డిబిఆర్‌సి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్ తెలిపారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీ, మాదాల నారాయణ స్వామి కాలనీలో తుఫాను బాధి నిరుపేద కుటుంబాల్లో ఎంపిక చేసిన 125మందికి రూ.4వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాపట్ల, చీరాల ప్రాంతాల్లో తుఫానుతో ఇబ్బందులు ఎదుర్కొన్న 350మంది పేదలకు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. డిబిఆర్‌సి సిటీ కో-ఆర్డినేటర్ ఎన్ శ్రీలత మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న నేటికీ అనేకమంది యానాది కుటుంబాలు నివేశన స్థలాలు లేక కాల్వ కట్టలపైనే


తుఫాను బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న డిబిఆర్‌సి

జీవనం సాగిస్తున్నారని అన్నారు. చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వీరి స్థితిగతులు గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ సిహెచ్ అనిల్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సరళీకృత భాషతో వేమన సాహిత్యం

ప్రజాశక్తి - బాపట్ల

సరళీకృత భాషతో సమాజ చైతన్యానికి పాటుపడిన యోగి వేమన చిరస్మరణీయులని ధృతి సాహితి సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాథరెడ్డి అన్నారు. స్థానిక రామానుజ కూటమిలో హరినాథరెడ్డి ఆధ్వర్యంలో వేమన జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరభాషా ఆధిపత్యాన్ని ప్రశ్నించి, తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన మహనీయుడిగా తెలుగు ప్రజల గుండెల్లో వేమన స్థానం పదిల పర్చుకున్నారని అన్నారు. యోగి వేమనగా సుప్రసిద్ధులైన వేమారెడ్డి, పామరుడి నుంచి మహా పండితుల వరకు అర్థమయ్యేరీతిలో కవితా శక్తిని క్రోడికరించుకుని జీవిత సత్యాలను, మానవతా విలువలను తెలుగు వారికీ అందించి ప్రజాకవిగా ఖ్యాతి పొందారని అన్నారు. సాహితీవేత్త బీరం సుందరరావు, ఎపి శాసన సభ చీఫ్ మార్షల్ దుండి ఏడుకొండలురెడ్డి,



వేమన జయంతి సభలో కళ్లం హరనాథరెడ్డి

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ వి శ్రీనివాసరావు, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు చీరాల వెంకటేశ్వరరెడ్డి, చీరాల నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు భవనం బద్రిరెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి బిఎస్ నారాయణభట్టు, బాబు నాగేంద్ర, శ్రీనివాసరావు, మాజీ సర్పంచి బొడ్డు సుబ్బారెడ్డి, ముడుగు అక్కిరెడ్డి, చల్లా రాజు, కటికల రమేష్, జాలి రామిరెడ్డి పాల్గొన్నారు.


బెల్లం ఊట ధ్వంసం చేస్తున్న ఎస్ఇబి పోలీసులు

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అక్రమంగా సారాయి తయారు చేస్తే చర్యలు తప్పవని ఎస్ఇబి సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని వెదుళ్ళపల్లిలో అక్రమంగా నిర్వహించిన బెల్లం ఊటను కనిపెట్టి ధ్వంసం చేసినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.


బాపట్లలో బైక్ ర్యాలీలో ఎంఎల్ఎ కోన రఘుపతి

విజయవాడకు తరలివెళ్లిన ప్రజలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. విజయవాడలో విగ్రహావిష్కరణకు మద్దతుగా పట్టణంలో భారీ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పర్చూరు : విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివెళ్ళారు. వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కార్లు, ఆర్టీసీ బస్సుల్లో అంబేద్కర్ స్మృతి వనానికి బయలుదేరి వెళ్లారు. బస్సుల్లో వెళ్లే వాళ్లకు భోజన వసతిని కూడా ఏర్పాటు చేశారు. విజయవాడ నగర నడిబొడ్డున రూ.404కోట్లతో 125అడుగుల భారీ విగ్రహాన్ని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. దేశంలో ఉన్న ఎత్తైన విగ్రహాల్లో ఇది మూడవది.



కొల్లూరు నుండి విజయవాడ వెళుతున్న వైసిపి శ్రేణులు

కొల్లూరు : విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కంచు విగ్రహాన్ని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించే కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల్లో ప్రజలు జై భీమ్ నినాదాలతో తరలి వెళ్లారు.



విజయవాడ సభకు వెళుతున్న వైసిపి నేతలు

వేమూరు : విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వివిధ మండలాల నుండి ప్రజలు తరలి వెళ్లారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయగా మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు ప్రజలను బస్సుల్లో ఎక్కించే ప్రయత్నాలు చేశారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు వ్యవసాయ పనిలో ఉండటంతో బస్సులను నింపేందుకు తంటాలు పడ్డారు. ఎంపీడీఓలు, ఎంపీపీలు దగ్గరుండి బస్సు ఎక్కించారు.

చీరాల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు చీరాల పట్టణంనుండి వాహనాలను మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



పర్చూరులో టిడిపి దళిత నేతల నిరసన

ప్రజాశక్తి - పర్చూరు

దళితులపై జగన్మోహన్‌రెడ్డి ధమనకాండ ఆపాలని, కోడి కత్తి శీనుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బొమ్మల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. దళితులకు రక్షణ కల్పించాలని, గత ప్రభుత్వ హయాంలో అమలైన దళితుల పథకాలన్నీ పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. టిడిపి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేతపూడి సురేష్ , తమ్ములూరి అశోక్, నూతలపాటి ఇస్రాయిల్ మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో దళితులుపై 6వేలకు పైగా దాడులు జరిగాయని అన్నారు. 188మంది దళితుల్ని హత్య చేశారన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్‌రెడ్డి పాలనలో దళితులు హత్యలకు, దాడులకు, దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తారని ప్రశ్నించారు. 4లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని అన్నారు. విదేశాల్లో దళిత బిడ్డలు చదువుకునేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి, జగన్‌రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్‌ను అవమానించారని మండిపడ్డారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై టిడిపి మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్‌రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టారని అన్నారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12మంది దళితులే అన్నారు. నామినేటెడ్ పదవుల్లో దళితులకు అన్యాయం చేశారని అన్నారు. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై హత్యాచారం చేసి హత్య చేస్తే నిందుతులను నేటికీ అరెస్టు చేయలేదన్నారు. కార్యక్రమంలో కట్టెంపూడి డేవిడ్, పల్లపాటి స్టేటస్, కుందా వంశీ, సాంబయ్య, శ్రీహరి, చిట్టినేని రామకృష్ణ, కొనగంటి శివ, కొల్లా చంద్రం, షేక్ గౌస్, షేక్ మాబ్ భాషా, ఐటిడిపి జీవన్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత లేదని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కనపర్తి సుందదరావు అన్నారు. వివిధ గ్రామాల్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన శుక్రవారం చేపట్టారు. కార్యక్రమంలో భట్టిప్రోలు, వేమూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారని టిడిపి నాయకులు అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 50వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను రద్దు చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ.లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్‌ను, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం గౌరీఅమర్‌నాద్, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, గజవల్లి శ్రీనివాసరావు, కూరపాటి పూర్ణ, నరాల తిరుపతి రాయుడు, నాశిక వీరబద్రయ్య పాల్గొన్నారు.



వైసిపిపాలనలోదళితులపై దాడులకు చీరాల్లో టిడిపి నిరసన



న్యాయవాది ఆంజనేయులును సన్మానిస్తున్న లాయర్లు

న్యాయవాది ఆంజనేయులుకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడుగా చీరాలకు చెందిన న్యాయవాది నన్నెబొయిన ఆంజనేయులు ఎన్నికయిన సందర్భంగా స్థానిక కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో సభ్యుడైన నన్నెబొయిన ఆంజనేయులు కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడుగా ఎన్నికవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరెన్నో గొప్ప విజయాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదులు కర్నేటి రవి, బండ్లమూడి విజయ్ కుమార్, జెవిఎస్ కుమార్, పున్నయ్య పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న షాలేం రాజు

గ్రేస్ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం చినపులివర్రు గ్రామానికి చెందిన దున్న భాస్కరరావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కైతేపల్లి శాలెం రాజ్ పరామర్శించారు. భాస్కరరావు మృత దేహానికి నివాళులర్పించారు. మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన



ఉత్కంఠ భరితంగా ఎడ్ల పందాలు

ప్రజాశక్తి - పర్చూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని అన్నం బొట్లవారిపాలెంలోని గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ క్రీడా ప్రాంగణంలో 36వ జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. గత వారం రోజుల నుండి జరుగుతున్న ఎడ్ల పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది రైతులు, పశుపోషకులు తరలివచ్చారు. ఎద్దులు బండ లాగుతున్న సమయంలో ప్రజలు ఈలలు వేస్తూ కేరింతలు కొట్టారు. శుక్రవారం పెద్దసైజు విభాగంలో జరిగిన ఎడ్ల బలప్రదర్శన పోటీలకు తెలంగాణ, గుంటూరు, బాపట్ల, కృష్ణా జిల్లాల నుండి ఆరు జతల ఎడ్లు పోటీలో తలపడినట్లు నిర్వాహకులు గోరంట్ల భాస్కరరావు తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన త్రిసజ్ఞారెడ్డి ఎడ్లజత 22 క్వింటాళ్ళ బరువు ఉన్న బండను 25నిమిషాల్లో 3901.7 అడుగుల దూరం లాగి ముందంజలో ఉన్నాయి. హైదరాబాద్ కూకట్పల్లికి చెందిన ఎస్ఎస్ బుల్స్ ఎడ్లజత 3900 దూరం లాగి 2వ స్థానంలోనూ, గుంటూరు జిల్లా చుండూరు మండలం వేటపాలెంకు చెందిన ఆర్‌కె బుల్స్ ఎడ్లజత 3405 అడుగుల దూరం లాగి 3వ స్థానంలోనూ, గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన దాసరి నారాయణ ఎడ్ల జత 2486 అడుగుల దూరం లాగి 4వ స్థానంలో నిలిచాయి. ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నేటితో ముగియనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎడ్ల పందాలు గ్రామీణ ప్రాంతంలో పశు పోషకులను ఉత్సాహపరుస్తాయని అన్నారు. పెద్ద సైజు విభాగంలో గెలుపొందిన ఎడ్లజతకు రూ.1,30,116, రూ.90,116, రూ.50,116, రూ.30,116, రూ.21,116, రూ.20,116, రూ.12,116, రూ.10,116 నగదును మొదటి, ద్వితీయ, తృతీయ వరుసగా ఏడవ స్థానం వరకు అందజేశారు. మొదటి బహుమతి రూ.1,30,116లను గొట్టిపాటి హనుమంతరావు, గొట్టిపాటి కిషోర్, గొట్టిపాటి నరసయ్య జ్ఞాపకార్థం గొట్టిపాటి భరత్ అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.



తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన జనం



వైద్యశిభిరాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారణి ఎస్ రాజ్యలక్ష్మి

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - సంతనూతలపాడు

ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని వేములపాడు, చిలకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష 2వ దశ వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య శిభిరంలో పరీక్షించిన ప్రతి ఒక్కరి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ ఎఎన్ఎం, ఎంఎల్ఎహెచ్‌పి, గ్రామ పోలీస్ సహకారంతో గృహసందర్శనంలో విధిగా ఆరోగ్య శ్రీ యాప్, దిశ యాప్‌ను ఆగృహంలో ఒకరి మొబైల్ ఫోన్ నందు డౌన్ లోడ్ చేయాలని ఆదేశించారు. క్యాంపుకు హాజరైన వైద్య నిపుణుల సలహాలను తప్పక పాటించాలని అన్నారు. వాళ్లు రెఫర్ చేసిన కేసులను ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి విధిగా 30రోజులకు సరిపడా మందులను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జగన్నాఆరోగ్య సురక్షకి వచ్చిన ప్రజల ద్వారా క్యాంపులో డాక్టర్స్, సిబ్బంది ఎలాగ చూస్తున్నారుని ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్యక్రములో ఉప జిల్లా వైద్య అధికారి డాక్టర్ మాధవిలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్, స్పెసలిస్ట్ డాక్టర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు తాళాలు

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాశాఖ ఈ నెల 19నుండి 21వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు సెలవులు ప్రకటించింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, నాగార్జున, భాష్యం, హెూలీ ఫెయిత్, ఒక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఇఒ పట్టణంలోని వివిధ ప్రవేట్ పాఠశాలలను తనిఖీలు చేశారు. ఆ సమయంలో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలకు నోటీసులు ఇచ్చి పాఠశాలకు తాళాలు వేశారు.

ఎన్ఐఎ కోర్టులో సిఎం సాక్ష్యం చెప్పాలి

ప్రజాశక్తి - చీరాల

కోడికత్తి శ్రీను కేసులో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎన్ఐఎ కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవి కుమార్ శుక్రవారం ప్రకటనలో కోరారు. జగన్ మోహన్ రెడ్డి మీద కోడికత్తి శ్రీను దాడి కేసులో నేటికీ ముద్దయిగా ఉన్న దళిత యువకుడు శ్రీనుకి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటూ మానవ హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. హత్య చేసిన వాళ్లకు కూడా బెయిల్ వస్తుందని కానీ కోడి కత్తి శ్రీను మాత్రం ఐదేళ్ల నుండి జైల్లోనే మగ్గుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఐఎ ఛార్జిషీట్‌లో జగన్ మీద ఎటువంటి కుట్రలు జరగలేదని ప్రకటించిన నేపథ్యంలో కేసును ఉపసంహరించుకోవాలని అన్నారు. ముద్దాయి శ్రీనుకు జరుగుతున్న అన్యాయంపైన అతని తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బారాజు తన ఇంటిలోనే నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. వాళ్లు చేస్తున్న న్యాయం పోరాటానికి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. శ్రీనుకు కనీసం బెయిల్ రాకుండా ఎన్ఐఎ కోర్టులో ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. బాధితులు శ్రీను కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్రంలో దళిత జాతి జగన్ ప్రభుత్వ మీద తిరుగుబాటు చేస్తుందని అన్నారు. జగన్ పాలనలో దళితుల జీవితాలకు రక్షణ లేదని ఆరోపించారు.



బకాయిలు ఇవ్వాలని మోకాళ్లపై ఉపాధ్యాయుల నిరసన

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - చీరాల

ఉపాధ్యాయులుకు పెండి బకాయిలు వెంటనే చెల్లించాలని యుటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న నగదు రు.1896కోట్లు వరకు ప్రభుత్వం బకాయి ఉందని, వాటిని చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి, డిఏ, సరెండర్ లీవులు, అరియర్లు, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తాము పొదుపు చేసుకున్న సొమ్మును ప్రభుత్వం ఇతర పదకాలకు మళ్లించుకుందని అన్నారు. తమనిధులు తక్షణం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు 1వ తేదీన విడుదల చేయాలని అన్నారు. గౌరవప్రదమైన వృత్తులో ఉన్న ఉపాధ్యాయులను పట్టించు కోకుండా శాంతి యుతంగా నిరసన చేస్తుంటే అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు బండి బిక్షాలు, పి సురేష్, సూరిబాబు, కె వీరాంజనేయులు, కుర్రా రామారావు, కుర్రా శ్రీను, శ్రీనివాస్, వెలుగొండరెడ్డి, రాజేష్, నాగ మల్లేశ్వరరావు, బాల చంద్ర పాల్గొన్నారు.

జనార్ధన్ పుట్టినరోజు వేడుకలకు

నగరంలో భారీ ఏర్పాట్లు

- ఎన్నికల వేళ ఘనంగా నిర్వహించేందుకు పార్టీశ్రేణులు సన్నద్ధం
- పార్టీ కార్యాలయంలో వేడుకలకు ఏర్పాట్లు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలను శనివారం నాడు పట్టణంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల వేళ ఈ వేడుకలు రాజకీయ సందడిని పెంచుతున్నాయి. పట్టణమంతా ఇప్పటికే శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు ఫ్లెక్సీలు కట్టారు. పార్టీ కార్యాలయంలో దామచర్ల జనార్ధన్ కేక్ కటింగ్, అందరినీ కలిసే ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం నుంచి భారీగానే పార్టీశ్రేణులు కదలి వస్తున్నారు. ఒంగోలు అభ్యర్థిగా దామచర్ల బరిలో దిగుతున్నందున ఇప్పుడు ఆయన పుట్టినరోజు వేడుకలను కూడా అభిమానులు ఘనంగానే నిర్వహిస్తున్నారు. పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో ఈ కార్యక్రమాలు కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఒంగోలులో గెలుపుకోసం దామచర్ల అన్ని విధాలా పావులు కదుపుతున్నారు. ఇక్కడ ఇద్దరు ఉద్దండులు పోటీ చేస్తున్నందున అందరి దృష్టీ ఒంగోలుపైనే ఉంది. రాజకీయంగానూ ఒంగోలు నియోజకవర్గం చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది. దామచర్ల తన పుట్టినరోజు వేడుకల నుంచే పార్టీశ్రేణులను భవిష్యత్ రాజకీయ సందేశం ఇవ్వనున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దామచర్ల పదేపదే కార్యకర్తలను కోరుతున్నారు. ఇప్పుడూ ఇదే ఎజండాతో ఆయన పిలుపునివ్వనున్నారు. ఏదేమైనా దామచర్ల పుట్టినరోజు వేడుకలకు ఆయన అభిమానులు ఈ సారి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఏర్పాట్లు చేశారు.

మార్క్స్, లెనిన్ పేర్లను విలన్లకు పెట్టడాన్ని నిరసిస్తూ..

త్రివిక్రమ్ ఫొటో దహనం



త్రివిక్రమ్ ఫొటోను దహనం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు

'గుంటూరు కారం' సినిమాలో చరిత్ర నిర్మాతలైన కారల్‌మార్క్స్, లెనిన్ పేర్లను విలన్లకు పెట్టి కించపరచడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు, రంగారాయుడు చెరువు సెంటర్లో నిరసన తెలియ జేశారు. సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఫొటోను దహనం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లను తక్షణమే తొలగించకపోతే న్యాయస్థానాన్ని సంప్రదించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రపంచ గతినే మార్చిన గొప్ప చరిత్ర నిర్మాత కారల్ మార్క్సదన్నారు. కార్మికవర్గ రాజ్య స్థాపనకై అనేక త్యాగాలు చేసినటువంటి మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. దోపిడీదారులకు సింహస్వప్నం కారల్ మార్క్స్ అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి 1917లో రష్యాలో విప్లవం సాధించి, కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించి, అతి తక్కువ కాలంలో ప్రపంచంలోనే వేగవంతంగా మానవ అభివద్ధి జరిగినటువంటి దేశం సోవియట్ రష్యా అని, రష్యా సహకారంతో భారత దేశం పారిశ్రామిక రంగంలో పురోగామి సాధించిందని చెప్పారు. ఇటువంటి చరిత్రకారులను విలన్లగా చూపించడం అత్యంత దుర్మార్గమైన అంశమన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బిరఘురాం మాట్లాడుతూ మతోన్మాద, పెట్టుబడిదారులకు కొమ్ముకాసే త్రివిక్రమ్ డబ్బు సంపాదనే పరమావధిగా చరిత్రను వక్రీకరించి ప్రజలను పక్క దారి పట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య మాట్లాడుతూ విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ల పేర్లను వెంటనే తొలగించాలన్నారు. చరిత్రను వక్రీకరించిన త్రివిక్రమ్‌పై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ ఫోటోను పట్టణ పౌర సంఘాల సమాఖ్య కార్యదర్శి జి రమేష్ దహనం చేశారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి వీరాస్వామి, నాయకులు విజయ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జనాభా సంఖ్యకు, ఓటర్ల నిష్పత్తికి

వ్యత్యాసం ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి

ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ పోల భాస్కర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జనాభా సంఖ్యకు ఓటర్ల నిష్పత్తికి వ్యత్యాసం ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టితో అధికారులు విచారణ చేయాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఆదేశించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశమయ్యారు. ఫామ్-8 కింద వచ్చిన దరఖాస్తులలో పొరుగు నియోజకవర్గాలు, పక్క జిల్లాలు, పొరుగు రాష్ట్రాల వారిని నిశితంగా పరిశీలించాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ చెప్పారు. మండలాలు, పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయి విచారణ అవసరమన్నారు. శాశ్వత వలసలు గుర్తించాలని, నివాసం ఉండే వారిని నిర్ధారించాలని ఆయన చెప్పారు. ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు అందిన వెంటనే తగిన ఆధారాలు చూపాలంటూ ఫిర్యాదు చేసిన వారికి చట్టబద్ధంగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ పి రంజిత్‌బాషా తెలిపారు. జిల్లాలో దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగంగా సాగుతుందన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డి ఆర్ ఓ పి వెంకటరమణ, ఆరు నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.







